# పునరావాస కార్యాచరణ ప్రణాళిక

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన చట్టం 2014 జూన్ 2, 2014 నుంచి అమలులోకి వచ్చింది. అప్పటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఆ చట్టం ప్రకారం విభాజించాల్సివచ్చింది. అవశేష ఆంధ్రప్రదేశ్ రాష్ట్రపరిపాలనకు, ఆర్థికాభివృద్ధికి, సాంస్కృతిక ఏకత్వానికి నూతన రాజధానిని అభివృద్ధి పరచుకోవడం ప్రాధాన్యత అంశం అయింది. రాష్ట్ర మంత్రిమండలి 2014 సెప్టెంబర్ 1న రాజధాని నగరాన్ని విజయవాడ సమీపంలో రాష్ట్రానికి మధ్య ప్రాంతమందు గుర్తించాలని, రాష్ట్రాన్ని అభివృద్ధి కేంద్రీకరణ విధానంలో 3 మెగా నగరాలు, 14స్మార్టు నగరాలుగా అభివృద్ధి పరచాలని తీర్మానం చేసింది. ప్రకాశం బ్యారేజికి పై భాగాన, కృష్ణానది దక్షిణ ఒడ్డున విజయవాడ గుంటూరు మధ్య రాజధాని నగరానికి స్థలాన్ని గుర్తించింది.

గుంటూరు జిల్లాలోని తుళ్ళూరు, మంగళగిరి, తాడేపల్లి మండలాల్లోని 25 గ్రామాలతో 217.23 చదరపు కి.మీ. మేర అమరావతి రాజధాని విస్తరించింది. ఈ 25 గ్రామాల ప్రస్తుత జనాభా సుమారు 100000 నకు పైబడింది. రాజధానికి సమీపంలో 30కి. మీ. దూరంలో విజయవాడ, 18కి.మీ. దూరంలో గుంటూరు నగరాలున్నాయి. రాజధానికి సమీపంలోని రెల్వే స్టేషన్ తాడేపల్లి దగ్గర కే.సి.కెనాల్ రైల్వే స్టేషన్; సమీపంలో ఉన్న విమానాశ్రయం 22కి.మీ. దూరంలోని గన్నవరం ఎయిర్ పోర్టు; నివసించదగ్గ సుస్థిర అభివృద్ధి నిబంధనలపై అమరావతిని ప్రజా రాజధానిగా భావించడం జరుగుతోంది. అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించాలనే లక్ష్యంతో సింగపూర్ ప్రభుత్వ సహకారంతో మాస్టర్ ప్లాన్ ను (బృహత్తర ప్రణాళిక) అభివృద్ధి పరచడం జరిగింది. నూతన రాజధాని ఆర్థిక కార్యకలాపాలకు కేంద్రంగా ఒకస్థాయి ఉద్యోగాలు కల్పించి ఆర్థికవెసులుబాటు, నాణ్యతతో కూడిన గృహాలను కల్పిస్తుంది. పూర్తి స్థాయి వనరుల సమర్ధ వినియోగం మరియు సుస్థిరత నూతన రాజధాని నిర్మాణానికి మూలాధారం అవుతుంది.

అమరావతి రాజధానిలో ఎంపిక చేసిన ప్రాంతాల్లో పట్టణ మౌలిక సదుపాయాలు కల్పించడం, అమరావతి సుస్థిర రాజధాని నగర అభివృద్ధి పథకం (ఎ.ఎస్.సి.సి.డి.పి.) క్రింద ప్రపంచబ్యాంకు ప్రాజెక్టు అభివృద్ధి లక్ష్యం. ప్రాధమికంగా పరిపాలనపరమైన సంస్థలను అభివృద్ధి పరచడం, వాటికి సహకారం అందించడం కూడా ప్రపంచబ్యాంకు లక్ష్యంగా పెట్టుకుంది.

అమరావతి సుస్థిర రాజధాని నగర అభివృద్ధి పథకంలో 5 అంశాలు ఉన్నాయి. అవి –

1. **25 గ్రామాలను కలుపుతూ ప్రధాన రవాణా కారిడార్స్ కనీస పట్టణ పేదలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన. ఇందులో భాగంగా ప్రధాన రోడ్డు నెట్వర్క్ నిర్మాణాలు మరియు గ్రామాలలో ప్రస్తుతం ఉన్న మౌలిక సదుపాయాలను మెరుగు పరిచేందుకు ఆర్థిక సహాయం అందించడం (ఉదా. త్రాగునీటి సరఫరా, మురుగునీరు పైపులు, రోడ్లు, డ్రైనేజీలు)**

2. వాతావరణ పునరుద్ధరణకు సంబంధించిన మౌలిక సదుపాయాలు. అమరావతి రాజధాని నగరంలో దాని సహజసిద్ధ పరిసరాలు, నది అభిముఖ ప్రాంతంలో పచ్చాదనాలను ఏకీకృతం చేస్తూ సుస్థిరమైన పచ్చదనంతో కూడిన వాతావరణ పరిస్థితి పునరుద్ధరణ
3. నగరీకరణ సంతరించుకునే నేపథ్యంలో రాజధాని పౌరులకు శిక్షణ కార్యక్రమాలకే పరిమితం కాకుండా ఉద్యోగ ఉపాధి అవకాశాలు, ఆర్థికంగా నిలదొక్కుకునే నూతన కార్యకలాపాలు పొందేందుకు అవకాశం కల్పించేందుకు ప్రభుత్వం తలపెట్టిన ప్రయోజనాల బదిలీ ప్రయత్నాలకు సహకారం అందించడం
4. స్థానిక ప్రభుత్వ సంస్థల పాలనా పద్దతుల అభివృద్ధి పరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే ప్రయత్నాలకు సంస్థాపరమైన, ఆర్థికపరమైన సహకారం అందించడం
5. ప్రాజెక్టు నిర్వాహణ మరియు ప్రాజెక్టు అమలుకు సహకారం అందించడం

ప్రపంచబ్యాంకు ఆర్థిక సహకారం అందించే ప్రాజెక్టులో నిర్వాసితులుగామారే కుటుంబాలను గుర్తించినపుడు జోక్యం చేసుకోవలసిన సందర్భంలో పునరావాస ప్రణాళికలు రూపొందించడాన్ని వివరించే నిబంధనలు, లక్ష్యాలు, ప్రక్రియతో కూడిన పునరావాస పాలసీ ఫ్రేంవర్క్ ను (ఆర్.పి.ఎఫ్. )తయారు చేయడం జరిగింది. ప్రపంచబ్యాంకు ఆర్థిక సహకారం అందించే ప్రాజెక్టులో ప్రతిపాదిత పనులలో జోక్యం చేసుకునేటప్పుడు సంభవించే ప్రతికూల సామాజిక ప్రభావాలు తగ్గించడం, లేదా ఈ దుష్ప్రభావాలను తగ్గించడం ఆర్.పి.ఎఫ్.లో వివరించడం జరిగింది. సంప్రదింపులు, ప్రభావాన్ని అంచనా వేయడం, జనాభా లెక్కించడం, సామాజిక ఆర్థిక సర్వేలు అమలు చేయడంవంటిప్రక్రియలు ఆర్.పి.ఎఫ్ వివరిస్తుంది. జాతీయ స్థాయి చట్టాలు, రాష్ట్ర చట్టాలు, నిబంధనలకు అనుగుణంగా, ప్రపంచబ్యాంకు పరిహారంతోకూడిన పునరావాస పాలసీ (ఓ.పి.4.12) ప్రకారం ఆర్.పి.ఎఫ్.ను రూపొందించడం జరిగింది. ఆర్.పి.ఎఫ్ పై సలహాలు తీసుకోవడం, ప్రజలకు వెల్లడించడం జరిగింది. దీన్ని https://crda.ap.gov.in/apcrdacommunication/media/asccdp/16082014Amaravati%20RPF-cleared%20%by20RSA.pdf లో దర్శించవచ్చు. అమరావతి సుస్థిర రాజధాని నగర అభివృద్ధి పథకం (ఎ.ఎస్.సి.సి.డి.పి.)లో భాగంగా చేపట్టిన వరదనియంత్రణ పనులు ప్రభావ తీవ్రతను తగ్గించే ఈ పునరావాస కార్యాచరణ ప్రణాళికను ఆర్.పి.ఎఫ్.లో పేర్కొన్న మార్గదర్శక సూత్రాలకు అనుగుణంగా తయారుచేయడం జరిగింది. కృష్ణాయపాలెం, నీరుకొండ, శాఖమూరు, వద్ద రిజర్వాయర్ల నిర్మాణం, పాలవాగు, కొండవీటివాగులను లోతు, వెడల్పు పెంచడం, నెక్కల్లు నుంచి పిచ్చుకలపాలెం వరకు వాననీటి కాలువను నిర్మించడం వంటి పనులు ఇందులో ఉన్నాయి.

పునరావాస కార్యాచరణ ప్రణాళిక (ఆర్.ఎ.పి.) క్రింద ప్రస్తుత సబ్ కాంపోనెంట్ కు అవసరమైన భూమిని భూ నిర్వహణ విధానాల ప్రకారం ల్యాండ్ పూలింగ్ స్కీం (ఎల్.పి.ఎస్), సంప్రదింపుల ఒప్పంద పాలసీ మరియు భూసేకరణ చట్టం 2013ల ద్వారా సమకూర్చుకోవడం అమలులో ఉంది.

(i) భూయజమానులు (రైతులు) తాము ఇచ్చిన భూమికంటే అధిక విలువపొందే పట్టణ సదుపాయాలతో అభివృద్ధి పరచిన రిటర్నబుల్ ప్లాట్లు తీసుకొనేందుకు అంగీకరించి స్వచ్ఛందంగా తమ భూముల్ని రాజధాని నిర్మాణానికి ఇవ్వడం ల్యాండ్ పూలింగ్ స్కీంగా వ్యవహరిస్తారు. అభివృద్ధి పరచిన ప్లాట్లతో బాటు వార్షిక కౌలు, నైపుణ్యాభివృద్ధి, స్వయం ఉపాధికి సహకరించడంవంటి ఇతర జీవనోపధుల ప్రయోజనం సైతం ల్యాండ్ పూలింగ్ స్కీంలో భూయజమానులకు లభిస్తుంది.

(ii) సంప్రదింపుల ఒప్పంద పాలసీలో ప్రస్తుతం నివాసమున్న గ్రామాల్లో భూమి, దానిపై ఉన్న ఆస్తులు (ఇళ్ళు మొదలైనవి) ప్రభావితం అయ్యేవారికి వర్తిస్తుంది. APCRDA చట్టం 2014లోని సెక్ష 124 ప్రకారం, 2013 భూసేకరణ పునరావాస చట్టంలోని నిబంధనలను అనుసరించి తుది ఆమోదం పొందిన పునరావాస ప్యాకేజి పై ప్రభుత్వం, భూయజమాని సంప్రదింపుల ద్వారా అంగీకారానికి వస్తారు.

(iii) 2013 భూసేకరణ పునరావాస చట్టం ప్రకారం భూసేకరణ విధానంలో సేకరించిన భూమికి భూసేకరణ మార్గ దర్శకాల ప్రకారం పరిహారం చల్లింపు జరుగుతుంది. పైన పేర్కొన్న అన్ని భూమి సమకూర్చుకొనే విధానాలు ప్రాజెక్టులో పేర్కొన్నవిధంగా ఓ.పి. 4.12కు లోబడి ఉంటాయి.

దిగువ పేర్కొన్న పట్టికలో వరదనియంత్రణ పనులకు అవసరమైన భూమి, వరద నియంత్రణ నిర్మాణాలవల్ల నిర్వాసితులయ్యే కుటుంబాలు (ప్రాజెక్టు అఫెక్టేడ్ ఫ్యామిలి) పొందు పరచడమైనది:

| | ప్రపంచబ్యాంకు ఆర్ధిక సహకారంతో చేపట్టే వరద నియంత్రణ పనులవల్ల ప్రభావితమయ్యే భూమి కలిగిన కుటుంబాల సంఖ్య | ప్రపంచబ్యాంకు వరద నియంత్రణ పనులకు అవసరమైన భూమి విస్తీర్ణం (ఎకరాలలో) |
|---|---|---|
| ఎల్.పి.ఎస్. | 1,754 | 1,131.3 |
| 2013 ఎల్.ఎ.ఆర్.ఆర్. చట్టం | 110 | 75.5 |
| సంప్రదింపుల ఒప్పంద పాలసి | 27 | 10.4 |
| ప్రభుత్వ భూములు * | Nil | 811.11** |
| మొత్తం | **1,891** | **2,028.3** |
| భూమి సమకూర్చే విధానాలవల్ల ప్రభావితమయ్యే భూమిలేని కుటుంబాల సంఖ్య : 21,374 | | |

***ప్రభుత్వ భూమి ఆక్రమించిన కుటుంబాలకు వ్యవసాయ భూమి అయితే ఎల్.పి.ఎస్ మార్గ దర్శకాలద్వారా గ్రామాల్లో భూమి అయితే సంప్రదింపుల ఒప్పంద పాలసీ ద్వారా సహకారం అందించడం జరిగింది.**
**** రిజర్వాయర్లలో భూమి 680 ఎకరాలు ఇందులో ఉంది. (కృష్ణాయపాలెం, శాఖమూరు, నీరుకొండ) మరియు ఇరిగేషన్ రికార్డుల ప్రకారం కాలువ ప్రాంతాలు, వాటికి ఆనుకుని వున్న ప్రదేశాలు.**
**నోట్: భూసేకరణ విధానంతో భూమి సేకరించాదలచిన భూయజమానులలో కొందరు ఎల్.పి.ఎస్.లో భూములు ఇచ్చేందుకు ముందుకొస్తున్నారు. అయితే ఇందువల్ల ప్రభావితమయ్యే కుటుంబాల సంఖ్యలో మార్పు ఉండదు.కేవలం ఏ విధానంలో భూమిని సమకూర్చుకుంటారో ఆ విధానంలోని సంఖ్యపైన మార్పు ఉంటుంది.**
**ప్రపంచబ్యాంకు ప్రాజెక్టు ద్వారా అందించే అన్ని అంశాలను ప్రాజెక్టు అప్రైజల్ ద్వారా గుర్తించలేదు. అందువల్ల అవసరమైన భూమికి సంబంధించి సమగ్ర ప్రభావం, పునరావాస కల్పనలపై ఇంకా స్పష్టత రాలేదు.**

ఓ.పి. 4.12 ప్రపంచ బ్యాంకుఆర్థిక సహకారం అందించే ప్రాజెక్టుకే పరిమితమైనప్పటికీ ప్రాజెక్టు సమకూర్చిన భూమి సరిహద్దుల లోపల, వెలుపలవున్న భూమిలేని పనివారి పైబడే ప్రభావంలోని వ్యత్యాసాన్ని గుర్తించడం ఒక సవాలు వంటిది. ప్రపంచబ్యాంకు ప్రాజెక్టు ప్రభావిత కుటుంబాలకు జీవనోపాధుల పునరుద్ధరణ కార్యకలాపాల క్రింద జులై 15, 2018 నాటికి పెన్షన్ కోసం నమోదు చేసుకున్న భూమిలేని కుటుంబాలు అన్నింటికీ పెన్షన్ మంజూరు పరిగణనలోకి తీసుకునేందుకు APCRDA అంగీకరించింది.

పునరావాస పాలసీ ఫ్రేంవర్క్ (ఆర్.పి.ఎఫ్.)ప్రకారం జాబితాలో నమోదైన భూమిలేని నిరుపేద కుటుంబాలకు పెన్షన్ చెల్లింపు, ఇతర జీవనోపాధులకు సంబంధించిన ప్రయోజనాలను పర్యవేక్షించడం జరుగుతుంది. జులై 15, 2018నాటికి మొత్తం భూమిలేని నిరుపేద కుటుంబాలు 21374. ఈ పునరావాస కార్యాచరణ ప్రణాళిక (ఆర్.ఎ.పి) – (అసంకల్పిత పునరావాస ప్రభావాలు) - రాజధాని నగరంలోని బ్యాంకు ఆర్థిక సహకారం అందించే వరద నియంత్రణ పనులకు సంబంధించి భూయజమానులపై పడే అసంకల్పిత పునరావాస ప్రభావాల సామర్థ్యంపై ఈ పునరావాస కార్యాచరణ ప్రణాళిక దృష్టి సారిస్తుంది మరియు పునరావాస పాలసీ ఫ్రేంవర్క్ (ఆర్.పి.ఎఫ్.)లో పేర్కొన్న విధి విధానాలు అన్నీ నమోదైన భూమిలేని కుటుంబాలకు (జులై 15, 2018 నాటికి) ఇందులో ఉంటాయి. ఇవన్నీ ASCCDP క్రింద పర్యవేక్షించబడుతాయి.

రెండు అనుబంధ కార్యక్రమాలు, ప్రత్యేకంగా: ఉండవల్లి వద్ద పంపింగ్ స్టేషన్, కృష్ణాయపాలెం రిజర్వాయర్ల నుంచి ఉండవల్లి పంపింగ్ స్టేషన్ వరకు విస్తరించిన కొండవీటి వాగు పనులు కూడా ఈ ఆర్.ఎ.పి.లో చేర్చడం జరిగింది. ఈ రెండు అనుబంధ పనులకు అవసరమైన భూమి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ

యాజమాన్యంలోనిది లేదా ఎల్.పి.ఎస్.క్రింద రైతులు అందచేసిన భూమి. ప్రత్యేకించి ఉండవల్లి పంపింగ్ స్టేషన్ కు కావాల్సిన భూమి (ప్రభుత్వ భూమికి అదనంగా) ఎల్.పి.ఎస్. ద్వారా సేకరించినది. కృష్ణాయపాలెం రిజర్వాయిర్ నుంచి ఉండవల్లి పంపింగ్ స్టేషన్ వరకు విస్తరించిన పనుల్లో ఎల్.పి.ఎస్. ద్వారా సేకరించి అందుబాటులోవున్న భూములను మాత్రమే చేపట్టడం. జరిగింది. ఇందువల్ల భూసేకరణ, సంప్రదింపుల పాలసీల ద్వారా అదనపు భూమి సమకూర్చవలసిన అవసరం ఉండదు. అనుబంధ కార్యకలాపాలకు సమకూర్చుకున్న అన్ని భూములు ఇప్పటికీ APCRDA కు బదలాయించబడినవి. ఇవి అనుబంధ కార్యకలాపాలు కావడం వల్ల, భూమి సమకూర్చడం, వాటి ప్రభావం పడే ప్రజలు ఈ ఆర్.ఎ.పి.లో పొందుపరచడమైనది. ఈ కార్యకలాపాలు అమలులో (అడ్వాన్సు దశలో) ఉన్నాయి. (i) ఉండవల్లి పంపింగ్ స్టేషన్ ఆగస్టు మధ్యవారంలో ప్రారంభించవచ్చని భావించవచ్చు మరియు (ii)ఉండవల్లి కొండవీటి వాగు, స్ట్రెచ్ లో పనులు ప్రస్తుతం వున్న (ప్రభుత్వ భూములు) భూములలో నిర్మించడం జరుగుతుంది.

మూడు సామాజిక ఆస్తులు – శాఖమూరు, మందడంలలో స్మశానాలు, మందడంలో ఒక ప్రైవేటు దేవాలయం. ASCCDP క్రింద ఆర్థిక సహకారం అందించే వరద నియంత్రణపనుల వల్ల నష్టపోవడం జరుగుతుంది. స్థానిక ప్రజలతో చర్చించిన మీదట రెండు స్మశానాలు ప్రాజెక్టు ప్రభావ ప్రాంతం అవతల ఏర్పాటుకు పరస్పర అంగీకరించడం జరిగింది. ప్రాజెక్టు ప్రభావ ప్రాంతం సామాజిక అవసరాలు కోసం సరిపడినంత విస్తీర్ణం ఉంది. ఆరెండు స్మశానాలలో దేనికీ వేరొకచోట ఏర్పాటు అవసరంలేదు. స్థానికుల సంప్రదింపుల అనంతరం గుడిని సరైన ప్రాంతంలో నిర్మించడం జరుగుతుంది.

అనెక్షర్ 8 లో వరద నియంత్రణ పనుల్లో భూములు కోల్పోయే ఎల్.పి.ఎస్. ప్రాజెక్టు ప్రభావిత కుటుంబాల సంగ్రహం చేర్చడం జరిగింది మరియు వారి సామాజిక ఆర్థిక బేస్లైన్ 96 మంది భూయజమానులపై చేసిన శాంపిల్ సర్వేనుండి వారి సామాజిక ఆర్థిక బేస్లైన్ డేటాను అనెక్షర్ 4లో పేర్కొనడం జరిగింది.

సంప్రదింపుల ఒప్పంద పాలసీ, భూసేకరణ చట్టం ద్వారా సేకరించిన భూములవలన ఏర్పడే ప్రభావం, వాటికి తీసుకొనే ఉపశమన చర్యలు ఈ ఆర్.ఎ.పి.లో పేర్కొనడం జరిగింది. 56 మైంది నాన్ ఎల్.పి.ఎస్. భూయజమానులనుండి సేకరించిన సామాజిక ఆర్థిక డేటా అనెక్షర్ 4లో ఉదహరించడం జరిగింది. పునరావాస కార్యాచరణ ప్రణాళిక (ఆర్.ఎ.పి.) రూపొందించే సమయంలో తొలి నమూనా ఉపశమన ముసాయిదాపై (ఉదా: రీసెటిల్మెంట్ పాలసీ ఫ్రేంవర్క్, పర్యావరణ సామాజిక నిర్వహణ ఫ్రేంవర్క్) సలహాలు, సూచనలు స్వీకరించేందుకు ప్రజలతో ఆగస్టు 2017, జనవరి 2018లో ప్రజలతో సంప్రదింపులు నిర్వహించడం జరిగింది. ఇ.ఐ.ఎ. / ఇ.ఎం.పి. తొలి నమూనా ముసాయిదాలపై వరద నియంత్రణ పనులు మరియు పునరావాస కార్యాచరణ ప్రణాళికల సలహాలు స్వీకరించేందుకు జనవరి

2018 నుండి వరుస ప్రజా సంప్రదింపులు జరిగాయి. APCRDA నమూనా ముసాయిదాలు వెల్లడించిన మీదట ఈ సంప్రదింపులు జరిగాయి. మందడం, తుళ్ళూరు, నీరుకొండ, కృష్ణాయపాలెం 4 గ్రామాల్లో ఈ సంప్రదింపులు నిర్వహించడం జరిగింది. పర్యావరణ ప్రభావ అంచనా, పర్యావరణ నిర్వహణ ప్రణాళిక వరద నియంత్రణ పనుల పునరావాస కార్యాచరణ ప్రణాళిక వంటి వాటిపై ప్రజల అభిప్రాయం కోరడం జరిగింది.

పైన పేర్కొన్న ప్రజల సంప్రదింపులకు అదనంగా APCRDA 20 ఫోకస్ గ్రూపు చర్చలు ప్రత్యేకంగా మహిళలతో 2, భూమిలేని పెన్షనర్లతో 2, భూసేకరణ భూయజమానులతో 2, చిన్నసన్నకారురైతులతో 2, ఎల్.పి.ఎస్. భూయజమానులతో 10, ప్రభుత్వభూములపై ఆధారపడినవారితో 2, 14 గ్రామాల్లో – పిచ్చికలపాలెం, ఐనవోలు, మందడం, కృష్ణాయపాలెం, నవులూరు – 2 (ఎర్రబాలెం), శాఖమూరు, వెలగపూడి, వెంకటపాలెం, అబ్బరాజుపాలెం, బోరుపాలెం, కురగల్లు, అనంతవరం, నెక్కల్లు, మరియు పెనుమాకలలో నిర్వహించడం జరిగింది. వరదనియంత్రణ పనుల ప్రభావానికి లోనైన 19 గ్రామాల్లో 152 భూయజమానులతో APCRDA ప్రత్యేకంగా ఇంటర్వ్యూలు నిర్వహించింది.

సంస్థాగతమైన, కార్యాచరణ అమలుచేసే ఏర్పాట్లు ఆర్.ఎ.పి.లో పొందుపరచడం జరిగింది. భూసేకరణకు సంబంధించి వివిధ ముఖ్య అధికారుల, సామాజిక అభివృద్ధి అధికారులు, జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసేందుకు, అవసరమైన విధులు, బాధ్యతలు ఈ ఆర్.ఎ.పి.లో పేర్కొనడం జరిగింది. భూసేకరణ పునరావాసం జిల్లా యంత్రాంగం చేపడుతుంది. ఆర్.ఎ.పి. నిబంధనల వల్ల తలెత్తే చెల్లింపులలో వ్యత్యాసాన్ని ఒక ప్రత్యేక అకౌంట్ ద్వారా APCRDA చెల్లిస్తుంది.ప్రత్యేకంగా ఏర్పరచిన సూచనల ఆధారంగా ఒక పర్యవేక్షణ ఏజెన్సీ ద్వారా పునరావాస కార్యాచరణ ప్రణాళిక అమలును పర్యవేక్షించడం జరుగుతుంది.

ప్రాజెక్టు ప్రభావిత కుటుంబాలకు అందుబాటులో ఉండే ఫిర్యాదుల పరిష్కార విభాగం, పౌరుల కమిటీ, పనుల అమలు సందర్భంలో సంప్రదింపుల విధానం, జీవనోపాధులకు ప్రోత్సాహక చర్యలు, బలహీన వర్గాల సమూహాలకు మద్దతు, సివిల్ పనులతో సమన్వయం, నష్టపరిహారం మరియు పునరావాస సహాయం చెల్లింపుల ధృవీకరణ, బడ్జెట్, కాలసూచిక, పర్యవేక్షణ, విశ్లేషణ ఏర్పాట్లు, వివరాలన్నీ ఆర్.ఎ.పి.లో పేర్కొనడం జరిగింది. సామాజిక, ఆర్థిక సర్వేల ఫలితాలు, నమూనా నివేదికలపై అందిన ప్రతిస్పందన మరియు సంప్రదింపులు, భూసమీకరణ పథకం స్వతంత్ర విశ్లేషణలపై (ఇండిపెండెంట్ అసెస్మెంట్) ఆధారపడి ఈ ఆర్.ఎ.పి.ను రూపొందించడం జరిగింది.